విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 19 అక్టోబరు, 2024. 4 పేజీలు

కావలిలో రోడ్డు ఆక్రమణలు తొలిగింపు

విశాలాంధ్ర- కావలి: కావలిలో ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఒక అడుగు ముందుకేసారు.. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఆయన ప్రజా సమస్యలు తీరేలా పనిచేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపారస్తుల షాపులు రోడ్డు మీదికి జరిపి ఆక్రమించుకోవడంతో వాహనాల రాకపోకలకు, వాహనాల పార్కింగ్ చేసుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఈ సమస్యను తక్షణమే పరిష్కరిం చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కావలి కమిషనర్ మున్సిపల్ శ్రావణ్ కుమార్ అక్రమాల తొలగింపు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలను చేపట్టారు. ఈ ఆక్రమణలు తొలిగింపు చేపడ్డడం శుభ పరిణామం అని ,ప్రజలు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణ పనులు పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : జిల్లాలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న నడికుడిశ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణ పనులు పరిశీలించిన్నట్టు జిల్లా కలెక్టర్ ఒఆనంద్పేర్కొన్నారు.శుక్రవారం పొదలకూరు మండలం అంకుపల్లి, చేజర్లమండలం పెరుమళ్ళపాడు, ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి రైల్వే లైనుకు సంబంధించి అవార్డు అయిన భూయజమానులు, రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా అంకుపల్లి గ్రామ రైతులు తమ గోడును జిల్లా కలెక్టర్కు వివరిస్తూ, భూములను అవార్డు చేసే సమయంలో రెండు పంటలు పండే సారవంతమైన భూములకు అతి తక్కువ ధర నిర్ణయించినందున తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న మామిడి చెట్లకు నిమ్మ తోటలకు కనీస ధర చెల్లించడం లేదని జిల్లా కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తమ గ్రామానికి ఆనుకొని ఉన్న వామిడపర్తి గ్రామ రైతులకు చెల్లించిన ధరనుతమకు కూడా వర్తించే విధంగా చూడాలని కోరారు. చేజం మండలం పెరుమళ్ళపాడు గ్రామ రైతులు మాట్లాడుతూ చిన్న చిన్న కమతాలు ఉన్నటువంటి రైతులు అనేక మంది ఉన్నామని, వారందరికీ మేలుచేకూర్చే విధంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఆత్మకూరు మండలం అప్పారావుపాలెం గ్రామరైతులు మాట్లాడుతూ, కేవలం ఒక కిలోమీటర్ పరిధిలో పిల్లర్లు వేసి రైల్వే లైను నిర్మిస్తే తమ గ్రామంతో పాటు పరిసర నాలుగు గ్రామాల ప్రజలకు వరదల సమయంలో మునిగి పోకుండా ఉంటాయన్నారు. అదేవిధంగా మాగాణి భూములను మెట్ట భూములుగా రికార్డుల్లో చూపినందున, నష్టపరిహారం అందుకునే సమయంలో తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైను భూసేకరణలో రైతులకు చెల్లింపులు చేయడానికి గల ఇబ్బందులను నేరుగా వారినోటినుండి తెలుసుకునేందుకు వచ్చామన్నారు. వారి అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. అదేవిధంగా భూముల టైటిల్

విషయమై తగాదాలు ఉన్నటువంటి కేసుల్లో అథారిటీ నిర్ణయించిన మేరకు చెల్లింపులు జరుగుతాయన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ సమయంలో భూముల ధరలు తక్కువగా చూపడంతో నష్టపరిహారం కూడా తక్కువగా అందే అవకాశం ఉంటుందన్నారు. రైతులు వెల్లడించిన అన్ని వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు, ఆత్మకూరు ఆర్డిఓలు అనూష, పావని, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే"ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది మొత్తం19 మంది పోలీసులు వారి యొక్క సమస్యల గురించి ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ వారి సమస్యలను కూలంకుషంగా విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత జిలా పోలీస్ కార్యాలయ అధికారులతో ఎస్పీ మాట్లాడి ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశించారు. సిబ్బంది యొక్క సంక్షేమంలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను తనకు నిర్భయంగా తెలియజేసుకోవచ్చని, సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించి గ్రీవియన్స్ డేను ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. సిబ్బంది సమస్యలపై జిల్లా ఎస్పీ గ్రీవియన్స్ డేను నిర్వహించడంపై సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు.

నిబంధనలు పాటించాల్సిందే : కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలో నూతన భవన నిర్మాణాలకు లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్ (ఎల్.టి.పి) కార్పొరేషన్ భవన అనుమతుల కొరకు పొందపరచవలసిన పత్రములు అన్నియు తప్పనిసరిగా సమర్పించి తద్వారా కార్పొరేషన్ వారి అనుమతి పొందిన పిమ్మట భవన నిర్మాణం మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని తదుపరి నగరపాలక సంస్థ వారి అనుమతుల ప్రకారం నిర్మాణం జరిగేలా పర్యవేక్షించాలని అలా కార్పొరేషన్ వారి ఉత్తర్వులు ఉల్లంఘించిన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ సూర్యతేజ స్పష్టం చేసారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో టౌన్ ప్లానింగ్ ఎల్.టి.పి. లతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్ నుంచి భవన నిర్మాణ అనుమతులు పొందిన భవన యజమానులు నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టేలా, వర్షపు నీరు భూమిలో ఇంకేలా ఇంకుడుగుంట తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని, అనుమతి పొందిన భవన నిర్మాణానికి సంబంధించి సెట్ బ్యాక్స్ అనుమతి ప్రకారం వుండేలా పర్యవేక్షించాలని సూచించారు. అక్రమ నిర్మాణాలు జరగకుండా, రోడ్లను అక్రమిస్తూ మెట్ల, ర్యాంపులు నిర్మాణం జరగకుండా, వర్షపు నీరు డ్రైను కాలువల ద్వారా సాఫీగా ప్రవహించుటకుటకు వీలుగా రూపొందించి, నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన నిర్మాణాలను అన్ని భవన సముదాయాల్లో ప్రణాళికాబద్ధంగా జరిగేలా జాగ్రత్తలు వహించాలని కమిషనర్ ఆదేశించారు. నూతన భవనాల నిర్మాణాల అనుమతులకు దరఖాస్తు చేసే సమయంలోనే ఏలాంటి ఉల్లంఘనలు లేకుండా సరి చూసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన నిర్మాణాలను పరిశీలించి తప్పనిసరిగా ఆక్రమణలను తొలగించేందుకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఇదివరకే ఆదేశించియున్నామని కమిషనర్ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు, దశయ్య నుడా పి.ఓ. సుబ్బారావు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

హెర్బాలైఫ్ కంపెనీకి జరిమానా

వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకారెడ్డి శేఖర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తమసంస్థ ఉత్పత్తి చేసిన హెల్త్ ప్రొడక్ట్ తో బరువు పెరుగుదల జరుగుతుందని బాధితుడ్ని నమ్మించి మోసంచేసిన హెర్బా లైఫ్ కంపెనీకి శుక్రవారం ఉమ్మడి నెల్లూరుజిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ రూ.29,056.78 లు జరిమానావిధించారు.తప్పుడు ప్రకటనలు,వాగ్దానాలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడద్దంటూ హెచ్చరించారు. కంపెనీలు ఇలాంటి వాగ్దానాలు చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడటం అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అని ఆయన పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన ఉప్పు వినయ్ కుమార్ అనే బాధితుడితో తమ సంస్థ ఉత్పత్తి చేసిన హెల్త్

ప్రొడక్ట్ తో బరువు పెరుగుతారు అని హెర్బాలైఫ్ కంపెనీకి చెందిన కావాలి అసోసియేట్ నమ్మించడంతో బాధితుడు రూ.8,131.96 లు ఇచ్చి ఆ పదార్థం కొనుగోలు చేశాడు. ఆ పదార్థం వాడటంతో బరువు పెరుగుదలకు బదులు బాధితుడు బరువు తగ్గడంతో కంపెనీను సంప్రదించగా మరలా వేరే రకం పదార్థమును రూ.924.82 లు వసూలు చేసి బాధితుడికి ఇచ్చారు. అయినా ఫలితం కనపడకపోవడంతో బాధితుడు వినియోగదారుల కోర్టును ఆశ్రయించాడు. కేసును విచారించిన న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ బాధితుడికి రూ.29,056.78లు (బాధితుడి వద్ద నుంచి వసూలు చేసిన రూ.9,055.78 లు, మానసిక ఆవేదనకు గాను రూ.15 వేలు, కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.5,000) తీర్పు వెలువడి 45 రోజుల్లోగా చెల్లించాలని హెర్బాలైఫ్ కంపెనీను ఆదేశించారు. తీర్పు కార్యక్రమంలో సభ్యురాలు బాల సుధ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: మండలంలోని కలవళ్ళ గ్రామంలో శుక్రవారం పల్లె పండు కార్యక్రమంలో భాగంగ ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో 400 మీటర్లు సిసి రోడ్డుకు రూ 27లక్షల రూపాయలతో భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మోదపల్లి. నరసింహం పంచాయతీ సెక్రటరీ సురేష్ బాబు ఎఎన్ఆర్జి ఎస్టిఏ మాలకొండయ్య ఎం లక్ష్మీనా రాయణ ఎం ఆదినారాయణ అబ్బూరి చెన్నయ్య పి మాలకొండయ్య ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధికారులను కలిసిన బిజెపి నియోజకవర్గ కన్వీనర్

విశాలాంధ్ర - మర్రిపాడు: మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ నాగేశ్వర ప్రసాద్,ఎస్సై శ్రీనివాసరావును శుక్రవారం బీజేపీ ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జున రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతలు, మండల అభివృద్ధి గురించి ఇరువురితో చర్చించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అందజేశారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

పల్లవోలు ట్యాంక్‌ను పరిశీలించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర -మర్రిపాడు: మండలంలోని పల్లవోలు ఓహెచ్ఆర్ఎస్ ట్యాంక్ ను ఎంపీడీఓ నాగేశ్వరప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.ప్రతి 15రోజులకు ట్యాంక్ ను శుభ్రపరచాలని, ప్రతి రోజు నీటి పరీక్ష నిర్వహించాలని సిబ్బంది కి ఎంపీడీఓ సూచించారు. అనంతరం హౌసింగ్ లే అవుట్‌ను సందర్శించి సచివాలయంలో సిబ్బంది తో సమావేశమయ్యారు. తుపాను తరువాత సంభవించిన పరిస్థితులకు సంబందించి ముఖ్యంగా తాగునీటి వనరులు, ప్రజారోగ్యం, పారిశుధ్యం పై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు : ఎంపీడీవో

విశాలాంధ్ర-కావలి రూరల్ : విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం కావలి మండల పరిధిలోని సర్వాయిపాలెం ఆనెమడుగు గ్రామ సచివాలయాలను విజిట్ చేశారు. రెండు సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. సచివాలయ ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. హాజరు పట్టికలో ప్రతి సిబ్బందికి 95% హాజరు ఉండాలని సూచించారు.తర్వాత పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలని స్థానిక సిబ్బందిని ఆదేశించారు. త్రాగునీటి బావులను, వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయించాలి. డ్రైనేజీ కాలవల్లో బ్లీచింగ్ చల్లించాలి. రోడ్లపై నీరు నిల్వ ఉంటే తప్పకుండా మోటర్లు పెట్టి నీటిని ప్రారదోళాలి. పంచాయతీలలో పారిశుద్ధంపై జరుగుతున్న పనులను పరిశీలించారు. ఎవరైనా సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని కావలి ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి సిబ్బందిని హెచ్చరించారు.

ఆహ్వాన పత్రికను విడుదల చేసిన ఆలయ కమిటీ నిర్వాకులు

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితీ నందు కొలువు తీరిన అమ్మలగన్న అమ్మ శ్రీ ముందర పొట్టమ్మ తల్లి, శ్రీ గంగమ్మ తల్లి కుంభాభిషేక మహోత్సవ తిరునాళ్లు ఈనెల 26,27,28 తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ముందర పొట్టమ్మ ఆలయంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో అన్నగారి పాలెం తుమ్మలపెంట పంచాయతీ గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ అధికారుల తీరుతో హడలుతున్న శానిటేషన్ సిబ్బంది

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు కార్పొరేషన్ అధికారుల తీరుతో శానిటేషన్ సిబ్బంది హడలిపోతున్నారు. కాలువలో సిల్ట్ ఉంటే షోకాజ్ నోటీసులు తప్పడం లేదు. రాజకీయ పలుకుబడి ఉన్న కొంతమంది కార్మికుల వ్యవహారంతో పనిచేసే కార్మికులపై పని భారం పడుతోంది. దాంతో పనిచేసే వారికి నోటీసుల బెడద తప్పడం లేదు. ఇక విషయంలోకి వస్తే ఇటీవల పలువురు శానిటరీ కార్యదర్శిలకు షోకాజ్ నోటీసులు అందాయి. మంత్రి నారాయణ ఆకస్మిక తనిఖీల సమయంలో అక్కడక్కడ కాలువల్లో సిల్ట్ ఆయన గుర్తించారు. దీంతో శానిటరీ కార్యదర్శులు, పలువురు కింది స్థాయి అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రికి కోపం వచ్చిందని అధికారులు శానిటరీ కార్యదర్శులకు షోకాస్ నోటీసులు ఇచ్చారు. ప్రతిరోజు వస్తాం.. ఏ కాలవలో కర్రపెట్టినా అడుగుభాగం తగలాలి.. సిల్ట్ కనిపిస్తే వేటుపడుతుంది అంటూ శానిటేషన్ కార్యదర్శులు సిబ్బందిని హెచ్చరిస్తూ కొంతమందికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. షోకాజ్ నోటీసులు కలకలం రేపుతున్నాయి. అధికారుల తీరుపై కూడా పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలా వచ్చి ఇలా వెళ్తారు..

సిబ్బంది కొరతతో శానిటేషన్ విభాగంలో తరచు సమస్యలు వస్తున్నాయని తెలుస్తోంది. వాస్తవంగా నెల్లూరు కార్పొరేషన్ లో 1500 మందికి పైగా పారిశుద్ధ కార్మికులు ఉన్నారు. వీరు కాక శానిటేషన్ కార్యదర్శులు వందమందికి పైగా ఉంటారు. అయితే వీరిలో రాజకీయ పలుకుబడి కలిగిన వారంతా హాజరు చేసుకొని విధులకు డుమ్మా కొట్టి వెళ్లిపోతారు. ఆ విధంగా సుమారు 200 మందికి పైగా ఉంటారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నాయకులంతా తమ అనుచరులను, అనుచరులబంధువులను నెల్లూరు కార్పొరేషన్ లో పారిశుధ్య సిబ్బంది గా నియమించారు. ఆ విధంగా రాజకీయ అండదండలతో నియమింపబడిన వారంతా పనుల్లోకి వెళ్ళరు. ఉదయాన్నే హాజరు వేసుకొని వెళ్లిపోతారు.అప్పట్లో కార్పొరేషన్ పెత్తనం చేసిన వైసీపీ నాయకులు ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్నారు. వారు నియమించిన పారిశుధ్య కార్మికులకు పని చెబితే వెంటనే నాయకులనుంచి ఫోన్ వస్తుంది. దాంతో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు మనకెందుకులే అని మిన్న కుండి పోతున్నారు. వాళ్లు చేయాల్సిన పని కూడా రెగ్యులర్ గా పనిచేస్తున్న వారిపై పడుతోంది. ఆ విధంగా పనిచేస్తున్న వారిపై పని భారం పెరిగిపోయి కొన్నిచోట్ల శానిటేషన్ సక్రమంగా చేయలేకపోతున్నారు. ఈ రాజకీయ కార్మికుల వ్యవహారంతో షోకాజ్ నోటీసులు అందుకుంటున్నామని పారిశుధ్య కార్మికులు వాపోతున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్సై రాకేష్ శుక్రవారం ఆటో వాలాలతో ప్రత్యేక డ్రైవ్ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుబోలు మండల పరిధిలో సుమారు 15 కిలోమీటర్ల హైవే ఉందని అనేకమంది వాహందారులు ప్రమాదాలను గురై అంగవైకల్యం కావడం చనిపోవడం వంటిది జరుగుతుందని వీటిపై అవగాహన కల్పించేందుకు ఆటో యూనియన్లతో సమావేశం నిర్వహించామని అన్నారు. అదేవిధంగా లైసెన్సులు లేని వారికి లైసెన్సులు తీసుకునేందుకు అంతేకాకుండా ప్రమాదాలు జరిగినప్పుడు భీమా సౌకర్యం ఈ విధంగా తీసుకోవాలో అవగాహన కూడా కల్పించామని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ముఖ్యంగా రోడ్డు ప్రమాద నివారణ లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

నేడు అమ్మవారు గ్రామోత్సవం

విశాలాంధ్ర:- మనుబోలు: మనుబోలు కోదండరాంపురంలో దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి యొక్క వార్షికోత్సవం అమ్మవారి యొక్క గ్రామోత్సవం శనివారం తారీఖున నిర్వహించబడును. అందులో భాగంగా అమ్మవారికి శనివారం దుర్గ సహిత దేవి ఖడ్గమాల హెూమం విశేష అలంకరణ మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించబడును

రాయితీతో వరి విత్తనాలు

విశాలాంధ్ర- విడవలూరు: రైతుల కొరకు వరి విత్తనాలను ప్రభుత్వం రాయితీతో రైతు కేంద్రాలు ద్వారా చేస్తామని విడవలూరు వ్యవసాయ అధికారి పి వెంకట కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం కొడవలూరులో ఆయన మాట్లాడుతూ మండలంలో 13 రైతు సేవా కేంద్రాలు ఉన్నాయని ఆ కేంద్రాల్లో ప్రభుత్వం రాయితీతో విత్తనాలు సరఫరా చేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు పాస్ బుక్స్ జిరాక్స్ ఆధార్ కార్డు ఆధారంగా ఒక రైతుకు ఐదు బస్తాలు ఇస్తామని ఆయన తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1984 సంవత్సరము వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని ఇప్పటికీ పూర్తి కాకపోవడం శోచనీయమని పలువురు వక్తలు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక కోట్నీస్ హాస్పిటల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన వెలగొండ రిజర్వాయర్ సాధన సమితి సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ వెంటనే వెలుగొండ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్లో నిధులు విడుదల చేసి ప్రాజెక్టు మొత్తం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కేవలం వెయ్యి కోట్లు విడుదల చేస్తే ప్రాజెక్టు పూర్తి దాదాపు నాలుగు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు 15.25 లక్షల ఎకరాలకు లక్షల ప్రజలకు సాగునీరు భూగర్భ జలాల పెంపు వీటి ద్వారా పశువులకు నీరు మేత కూడా పుష్కలంగా లభిస్తాయన్నారు. అంతేకాకుండా ప్రకృతి ఇచ్చిన వరాలన్నీ మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి కనిగిరి మార్కాపురం ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలాన్న వెలుగొండ రిజర్వాయర్ నీళ్లు పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ కు చేరావాల్సిందే అన్నారు. తద్వారా గండిపాలెం ప్రాజెక్టుకు వస్తే ఉదయగిరి ప్రాంతం సస్యశ్యామలమవుతుందని ఇక్కడే ప్రజలకు పనులు దొరికి వలసలు ఆగుతాయని ఫ్లోరైడ్ నీరు తాగి కిడ్నీ జబ్బులు రకరకాలైన వ్యాధులతో అల్లాడి ప్రజలకు స్వాంతన చేకూర్చుందని కిడ్నీ జబ్బులను తగ్గుతాయని వెలుగొండ రిజర్వాయర్ సాధన సమితి తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల రంగ నిపుణులు నారాయణ రెడ్డి వెలుగొండ సాధన సమితి నాయకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వేణుగోపాల్ షేక్ దస్తగిరి అహ్మద్ గాజులపల్లి రామిరెడ్డి పాల్గొన్నారు.

ఆశవర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కలిగిరి మండలం,రావులకొల్లు గ్రామ ఆశా వర్కర్ పందిటి విజయను అక్రమ తొలగింపుకు నిరసనగా టౌన్ హాల్, రీడింగ్ రూమ్‌లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం పెంచల నరసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రజా సంఘాలు, దళిత సంఘాల, మహిళా సంఘం నాయకులు పాల్గొని ఆశా వర్కర్‌ని తిరిగి విధుల్లోకి తీసుకునే ంతవరకు పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు. ఎటువంటి ఆరోపణలు లేకుండా, ముందస్తు నోటీసులు లేకుండా కేవలం రాజకీయ కక్షలతో ఒక దళిత మహిళకు అన్యాయం చేయడం దారుణం అన్నారు. అధికారులు రాజకీయనాయకులు చెప్పిందే వినకుండా ఆ దళిత మహిళకు న్యాయం చేసేందుకు సహకరించాలని అన్నారు. గత మూడు నెలల నుండి ఆశా వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దళిత మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. అజయ్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. శ్రీరాములు, మూలి వెంగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ,పౌర హక్కుల సంఘం నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, బిటిపి రాష్ట్ర నాయకులు రమణయ్య కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రఘురామయ్య, డిటిపి జిల్లా అధ్యక్షులు జి నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం విరమణ, సిఐటియు నాయకులు ఎస్.కె రెహానా బేగం,అల్లాడి గోపాల్, మురళి, కామాక్షమ్మ, సంపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: మండలంలో శుక్రవారం చుండి గ్రామంలో పల్లెపండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో 13 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, 2.30 లక్షల గోకులం షెడ్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి ఏడుపదుల వయసులో కూడా అహర్నిశలు ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, చుండి సర్పంచ్ ఇరపని సతీష్ ఏపీవో. ఉమామహేశ్వరరావు, మండల నాయుకులు కాకుమాని.హర్ష, ఫీల్డ్ అసిస్టెంట్ మేకల.అశోక్, చుండి మాజీ ఉపసర్పంచ్ కామినేని విర్రయ్య, చొప్పర చిన్నబ్రహ్మయ్య, చొప్పర రాఘవాలు చొప్పర వసంత, మూతకాని, బ్రమ్మయ్య చొప్పర, మాల్యాద్రి,కామినేని అనిల్, కామినేని బాలకృష్ణ పల్లెబోయిన శ్రీనివాసులు కామినేని.శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్పించిన కమిషనర్

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం : బుచ్చిపట్టణం మలిదేవి కాలువ వంతెన చెన్నూరు ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో తరచూ వాహన దారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. ఈ విషయంపై నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి స్పందించారు. కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి జేసిబీతో గుంతలు పడిన చోట రోడ్డుపై మట్టి పోసి గుంతలను పూడ్చారు. రోడ్డుపై గుంతలను పూడ్పించిన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డిని వాహన చోదకులు, స్థానికులు అభినందిస్తున్నారు.

గిరిజనులకు దుప్పట్లు వితరణ

విశాలాంధ్ర -కావలి: కావలి ఒకటవ పట్టణం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్.బాబుల్-రమీజ దంపతుల కుమార్తె షేక్ సాదియా శుక్రవారం పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణం కాలేరు గుంట గిరిజనులకు దుప్పట్లు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ చిన్నారి సాధియా పుట్టినరోజు సందర్భంగా గిరిజనులకు దుప్పట్లు వితరణ చేసిన చిన్నారి తల్లి తండ్రులు షేక్ బాబుల్ - రమీజా దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే చిన్నారి సాధియాకు సేవా సంస్థ తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ఎంపిడిఓ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో మండల అభి వృద్ధి అధికారిణి ఎం.భవాని ప్రత్యక్ష పర్యేక్షణలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సర్పంచ్ భూపతి జయమ్మ, కార్యదర్శి చెంచయ్య సిబ్బందితో కలిసి హరిజనవాడ, అరుంధతీయ వాడలలో, వీధుల్లో చెత్త, డ్రైనేజ్ శుభ్రత మరియు అన్ని ఏరియాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం జరిగింది. ఎంపిడిఓ, సర్పంచ్ కార్యదర్శి చెంచయ్య అధ్వార్యాన జరిగింది.

జాతీయ రహదారిపై ప్రమాదపు స్థలాలను గుర్తింపు

విశాలాంధ్ర- కావలి: నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కావలి డిఎస్పీ సూచనల మేరకు శుక్రవారం 16వ నెంబర్ కావలి జాతీయ రహదారిపై (బ్లాక్ స్పాట్స్) ప్రమాదాలు జరుగు స్థలాలను కావలి రూరల్ సిఐ రాజేశ్వరరావు గుర్తించి సిబ్బంది తో వెళ్లి డ్రమ్ములు ,టైర్స్ లతో (వంపులు) కర్వ్ ను ఏర్పాటు చేశారు.జాతీయ రహదా రిపై ప్రమాదపు స్థలాలను గుర్తించి వాహనదారులకు ప్రాణ హాని జరగకుండా ఉండా లని ముందస్తు జాగ్రత్తల కోసం వేగ నియంత్రణ అదుపు చేయాలని రహదారిపై సిఐ ఆధ్వర్యంలో సిబ్బందితో వెళ్లి డ్రమ్ములు టైర్లు ఉపయోగించి కర్వ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు ఎస్సైలు సిహెచ్ తిరుమల్ రెడ్డి, యం.బాజీబాబు పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు, ప్రకాశం జిల్లాల సరిహద్దులో రామాయపట్నం ఓడరేవు నిర్మాణం జరుగుతున్న దృష్ట్యా కావలి ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు ప్రోత్సాహానికి సహకరించాలంటూ కావలి జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యుడు అలహరి సుధాకర్ కోరారు. శుక్రవారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఇ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తమ్మిరెడ్డి శివ శంకర్‌ని కలిశారు ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా సత్కరించి కావలి సమస్యలను వివరించారు. నియోజకవర్గం ఉన్నతికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీడీవో ను కలిసిన కూటమి నేతలు

విశాలాంధ్ర-కావలి రూరల్ : కావలి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల అభివృద్ధి అధికారిసిహెచ్ శ్రీదేవిని కావలి కూటమి నేతలైన బిజెపి నాయకులు వల్లెపు చిట్టి బాబు, తెలుగు దేశం పార్టీ పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, 10వ వార్డ్ టిడిపి నాయకులు కిరణ్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంఅందజేసి దుస్సాలువాలు కప్పి ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు.

గిరిజన మహిళ ఆత్మహత్యపై డిఎస్పీ విచారణ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు పోలీస్ స్టెషన్‌ను ఇటీవల గిరిజన మహిళా ఏకోలు చెంచులక్ష్మీ ఆత్మహత్య కేసుపై ఆత్మకూరు డిఎస్పీ వేణుగో పాల్ విచారణ నిమిత్తం శుక్రవారం రాపూరు పోలీస్ స్టేషన్‌లో సిఐ విజయ కృష్ణ,ఎస్ ఐ వెంకట్ రాజేష్‌లతో కేసు వివరాలను, పలు రికార్డులను పరిశీలించడం జరిగింది.

రాయితీపై వరి విత్తనాలు

విశాలాంధ్ర- జలదంకి: మండల కేంద్రమైన జలదంకి రైతు సేవా కేంద్రంలో 16 38 రకం వరి విత్తనాలను సబ్సిడీపై వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం రైతులకు అందజేశారు. 30 కేజీల బస్తా 1065 రూపాయలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, జలదంకి ఉపసర్పంచ్ కే మాలకొండ రెడ్డి తదితరుల చేతుల మీదగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారిని శైలజ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై వరి విత్తనాలను అందజేస్తుందని, రైతన్నలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు, విఏఏ లు,రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై చర్యలు

విశాలాంధ్ర- కావలి రూరల్ : కావలి ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి ఆదేశాల మేరకు శుక్రవారం కావలి మండలంలోని పలు పంచాయతీల్లో కార్యదర్శులు పారిశుద్ధంపై చర్యలు చేపట్టారు. తుఫాను విపత్తు వల్ల గ్రామాల్లో పారిశుద్ధ్యం వలన దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు సంక్రమించే ప్రమాదం పొంచి ఉన్నందున ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నారు. మండలం లోని అన్ని పంచాయతీల కార్యదర్శులు పారిశుధ్ధంపై చర్యలు చేపట్టారు. అన్నగారి పాలెం పంచాయతీ కార్యదర్శి షేక్ అబ్దుల్ సమద్, తాళ్లపాలెం పంచాయతీ కార్యదర్శి వెంకట రమణలు తమ తమ పంచాయతీలో డ్రైనేజీ కాలువలలో చెత్తా చెదారం తొలగించి కాలవల్లో, అపరిశుభ్రంగా ఉన్న స్థలాలలో బ్లీచింగ్ చల్లించారు. అదేవిధంగా ట్యాంకులను శుభ్రం చేపించి ట్యాంక్ లోపల క్లోరినేషన్ చల్లించారు. అన్నగారి పాలెంలో రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో కార్యదర్శి మోటర్ల ద్వారా నిల్వ నీటిని బయటకు ప్రారదోలేరు. సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున ముందుస్తుగా పంచాయతీల్లోని అన్ని గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు.

పేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందచేత

విశాలాంధ్ర-కావలి: పిఎస్ఆర్ చారిటబుల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు వద్ద ఎన్నో సంవత్సరాలు నమ్మకంగా పనిచేసి నర్సుగా మంచి పేరు తెచ్చుకున్న దివంగత షేక్ కాలేబి జ్ఞాపకార్థముగా శుక్రవారం డాక్టర్ ప్రభాకర్ నాయుడు కుమారుడు సాయి వర్ధన్, సౌజన్యంతో కావలిలోని ఆక్సామజీద్, జామియా మజీద్, మదీనామజీద్ ల వద్ద, యాచకులకు,,ట్రంక్ రోడ్ లోని నక్కలవాళ్ళకు చికెన్ బిరియాని పాకెట్స్ అందజేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్. బాషా, మాజీ మునిసిపల్ కౌన్సిలర్, షేక్. మస్తాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు., గతంలో ప్రభాకర్ నాయుడు హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తు, అందరి మన్ననలు పొందిన షేక్.కాలేబిని గుర్తుచుకొని ఆమె జ్ఞాపకార్ధంగా ఆయన కుమారుడు సాయి వర్ధన్ పేదలకు బిరియాని పాకెట్స్ అందజేసి దాతృత్వం చాటుకోవటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి వర్ధన్, షేక్.మస్తాన్,షేక్.బాషా మాలకొండారెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

సమయపాలన పాటించని మండల పరిషత్ అధికారులు



విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండల పరిషత్ కార్యాలయ అధికారుల తీరు మారడం లేదు. అధికారులు కార్యాలయానికి ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. సామాన్య ప్రజల సైతం అధికారుల తీరుపై మండిపడుతున్నారు. శుక్రవారం ఉదయం 11:20 నిమిషాలు సమయం దాటినప్పటికీ అధికారులు కార్యాలయానికి వచ్చిన పాపాన పోలేదు. ఒక్క టైపిస్ట్ మాత్రమే ఉన్నారు. దీంతో గంటలకొద్దీ అధికారుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్నత స్థాయి అధికారులు కాస్త దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు. వర్షాలతో గ్రామాల్లో నెలకొన్న పరిస్థితిని చెప్పుకుందామంటే ఏ ఒక్క అధికారి కూడా కనిపించని పరిస్థితి. ముఖ్యంగా గ్రామపంచాయతీలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను పట్టించుకోవలసిన మండల పంచాయతీ అధికారి కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం మధ్యాహ్నం 11:20 నిమిషాలు వరకు కూడా ఏ అధికారి రాకపోవడంతో మండల ప్రజలు కార్యాలయ సిబ్బంది పై మండిపడుతున్నారు.

42వ డివిజన్లో ఎమ్మెల్సీ పర్యటన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలో 42వ డివిజన్ లోని కోటమిట్ట ప్రాంతంలో ఖలీల్ అహ్మద్, హంజాహుస్సేనీ, అతహార్‌తో వైఎస్ఆర్‌సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ కరిముల్లా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో మాట్లాడారు. అలానే 43 వ డివిజన్ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్ కార్యాలయాన్ని సందర్శించి ఇటీవల వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న వైసిపి కార్యకర్తలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తనతో పాటు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, వైసిపి నాయకులు అత్తహర్, షకీల్. పార్టీ సీనియర్ నాయకులు కోటీశ్వర్ రెడ్డి, శేషు, తౌఫిక్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ విస్తరణాధికారిగా బాలకృష్ణా రెడ్డి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండల పంచాయతీ విస్తరణ అధికారి (ఈఓపీఆర్డీ)గా బాలకృష్ణా రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఈఓపీఆర్డీగా పని చేస్తున్న ఏడుకొండలు ప్రకాశం జిల్లాకు బదిలీ కావడంతో కంభాలపల్లి పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న బాలకృష్ణా రెడ్డిని ఇంచార్జి ఈఓపీఆర్డీగా నియమిస్తూ ఎంపీడీఓ భవాని ఉత్తర్వులు జారీచేశారు.

నవోదయలో ఆన్లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయం లో 2025-2026 విద్యా సంవత్సరం లో 9వ మరియు 11తరగతి లో ప్రవేశం పొందడానికి నవోదయ ఎంపిక పరీక్ష కు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలియజేసారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి, 10వ తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. 30-10-2024 దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని తెలిపారు. దరఖాస్తుకు 9వ తరగతికి 2025: https://cbseitms. nic.in/2024/nvsix 11వ తరగతి కి 2025:%https://cbseitms. nic. in/2024/nvsxi%-11/ లింకులను ఉపయోగించాలన్నారు.

నేడు విడవలూరుకి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి రాక

విశాలాంధ్ర-విడవలూరు: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి శుక్రవారం గొడవల వరకు రానున్నట్లు విడవలూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెమ్మకుల శ్రీనివాసులు తెలిపారు ఉదయం 9:30 గంటలకు విడవలూరు లోని ఇందిరమ్మ కాలనీలో సిమెంట్ రోడ్లకు ప్రశాంత రెడ్డి శంకుస్థాపన చేస్తారని అనంతరం మండలంలోని మావిళ్ళ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు ప్రభుత్వ అధికారులు అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఈ జయప్రదం చేయాలని ఆయన కోరారు

బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే జరిమానాలు :కమిషనర్

విశాలాంధ్ర, నెల్లూరు కార్పొరేషన్ నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను మరింత మెరుగ్గా నిర్వహించే క్రమంలో బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసేవారిని గుర్తించి జరిమానాలు విధించాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పారిశుద్ధ్య విభాగంతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కమర్షియల్ ప్రాంతాల్లోని కార్యదర్శులు వ్యర్థాలను రోడ్లపై వేస్తున్న వారిని గుర్తించి ఎక్కువ సంఖ్యలో జరిమానాలు వసూలు చేయాలని ఆదేశించారు. ప్రజల్లో నిర్లక్ష్య ధోరణి వదిలేంతవరకు క్రమం తప్పకుండా జరిమానాలను విధిస్తూనే ఉండాలని సూచించారు. శానిటేషన్ కార్యదర్శులంతా ప్రతిరోజూ ఫీల్డ్ విజిట్ చేయాలని, పారిశుద్ధ్య సమస్యలను గుర్తించి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి తెలియజేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతిరోజూ మొబైల్ ఆధారిత హాజరు వేయించాలని, విధి నిర్వహణలో రక్షణ ఉపకరణాలు తప్పనిసరిగా వినియోగించేలా పర్యవేక్షించాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో నిర్లక్ష్యంగా ఉన్నట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత డివిజన్లలోని కార్యదర్శులు, సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను, సిల్ట్ తొలగింపు పనులను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. పరిసరాల పరిశుభ్రత కోసం నగర పాలక సంస్థలో అందుబాటులో ఉన్న అన్ని వాహనాలు, యంత్రాలకు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో వినియోగించుకుని చక్కటి ప్రణాళికతో పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రచార పోస్టర్లు, భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై తొలగించేందుకు అవసరమైన ఇతర విభాగాల కార్యదర్శులను కూడా సమన్వయం చేసుకుంటూ డివిజన్ల వారీగా మార్పు తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. పరిశుభ్రంగా ఉంచుకోని ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేసి, ప్లాట్లను శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణకు అధునాతన మానవ రహిత వాహనాలు, యంత్రాలు కూడా నగర పాలక సంస్థలో అందుబాటులో ఉన్నాయని వాటి సేవలను అవసరమైన అన్ని ప్రాంతాల్లో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు డ్రైను కాలువల్లో అక్కడక్కడా జల్లెడ ఏర్పాటును చేయాలని, ఏ ప్రాంతాల్లో అలాంటి ఏర్పాట్లు అవసరమున్నాయో వివరాలను తెలియజేయాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డి.ఈ సాయిరాం, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్షానికి రొచ్చు రొచ్చుగా మారిన రోడ్లు

విశాలాంధ్ర-మనుబోలు: తుఫాన్ కారణంగా గత రెండు రోజులు కురిసిన వర్షానికి మనుబోలు మండలంలో రోడ్లు రుచురొచ్చుగా మారాయి ముఖ్యంగా ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా బీసీ కాలనీకి వెళ్లే రోడ్డుపై వర్షపు నీరు చేరి వాహన చోదకులు పాద చారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా పిడూరు రోడ్లో కాగితాలపూర్ రోడ్ లో పెద్ద గుంతలు వర్షపు నీరు చేరి ప్రయాణం సాగించాలంటే వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా మండలంలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది వర్షాకాల నేపథ్యంలో సంబంధిత పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని గుంతలు పూడ్చి వేయాలని స్థానికులు కోరుతున్నారు. జనసంచారం ఉండే బీసీ కాలనీకి వెళ్లే మార్గం కాగితాలపూర్ రోడ్ లో గుంతలను వెంటనే పూడ్చి వేయాలని పలువురు కోరుతున్నారు. అదేవిధంగా కోదండరాం పురంలో వర్షం కురిసి నప్పుడల్లా రోడ్డుపై బురద నీరు చేరి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు మండల ఉన్నతాధికారులు స్పందించి గుంతలు పుడ్చే విధంగా తాత్కాలికంగా అయినా చర్యలు తీసుకోవాలని ప్రజానీకం కోరుతుంది.

దివీస్ ల్యాబ్‌కు 20 మంది ఉద్యోగాలకోసం ఎంపిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: దివిస్ ల్యాబ్ ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రాంగణ ఎంపికలలో 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు అర్హత సాధించినట్లు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య,టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుండి ఈ ఎంపికలకు హాజరైనట్లు కంపెనీ ప్రతినిధి హెచ్.ఆర్ రామకృష్ణ వెల్లడించారు. వీరికి వార్షిక వేతనం మూడు లక్షల ఉంటుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాదులోని చౌటుప్పల్, విశాఖ, కాకినాడ జిల్లాల్లో దివీస్ శాఖలున్నాయన్నారు. తమ కంపెనీలో ఉద్యోగులకు నెలకు 1200/- రూపాయలతో భోజనం ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ ఎంపికలలో 15 మంది ప్రకాశం మెకానికల్ విద్యార్థులు ఐదుగురు ఇతర కాలేజీలు విద్యార్థులు ఉన్నారని మరో హెచ్.ఆర్ నవీన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎం. లక్ష్మణరావు, మెకానికల్ హెచ్.ఓ.డి డాక్టర్ పున్నారావు,కోటయ్యలు పాల్గొన్నారు.

మానవతావాది, సంస్కరణాభిలాషి జస్టిస్ లక్ష్మణరావు

విశాలాంధ్ర - కావలి : రెడ్ క్రాస్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన జస్టిస్ అంబటి లక్ష్మణరావుకు శుక్రవారం కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ అంబటి లక్ష్మణరావు అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి, పదవీవిరమణ అనంతరం రెడ్ క్రాస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి, పలు నూతన సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. ప్రత్యేకంగా కావలి రెడ్ క్రాస్ కు సహకారం అందించారని అన్నారు. ఎన్నికల నిఘా వేదిక స్థాపించి, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేసారని, జాతీయ రహదారుల ప్రక్కన మద్యం అమ్మకాల నిషేధం కోసం పోరాడారని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు కలికి శ్రీహరి రెడ్డి, హరినారప రెడ్డి, బియస్ ప్రసాద్, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి

కుంభాభిషేక మహోత్సవానికి డీఎస్పీకి ఆహ్వానం

విశాలాంధ్ర-కావలి రూరల్ : కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితీ, తుమ్మలపెంట పంచాయతీ చెందిన ఆలయ కమిటీ నిర్వాహకులు శుక్రవారం కావలి డిఎస్పి శ్రీధర్ ను కలిసి శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి తిరునాల ఈనెల 26-27-28-తేదీలలో జరుగుతాయని తప్పకుండా రావాలని ఆహ్వానించారు. అదేవిధంగా కావలి పట్టణ సిఐ, ఫిరోజ్, ఎస్సైలు సుమన్, అంబేద్కర్, జానకిరామి రెడ్డి , రూరల్ సిఐ రాజేశ్వరరావు, ఎస్సైలు తిరుమలరెడ్డి బాజీ బాబు టూ టౌన్ సిఐ కొండవీటి శ్రీనివాసరావు, ఎస్సైలులను కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి శ్రీ ముందర పొట్టమ్మ తల్లి తిరునాళ్లకు రావాలని కోరారు.